RNI NO: APTEL/26/A5325

మహిమ న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 01 | సంచిక : 79 | ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, | పేజీలు : 4 | వెల రూ. 2 | ఆదివారం -06 - సెప్టెంబర్ - 2026

Published From :CHITTOOR circulated by YSR Kadapa I Anatapuram I Kurnool I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం

బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం

మోదీ తెలివైన నాయకుడన్న బార్ట్ డె వెవర్

మోదీతో భేటీ కావడం తనకు లభించిన గౌరవమని వ్యాఖ్య

విశ్వవేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందన్న బెల్జియం ప్రధాని

2లో

ఢిల్లీ: ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై

ముదురుతున్న యుద్ధ మేఘాలు: సౌదీ అరేబియాకు 5 బిలియన్ డాలర్ల

2లో

- ఆయుధాల విక్రయానికి అమెరికా గ్రీన్ సిగ్నల్
- ఇరాన్, హూతీ రెబెల్స్ నుంచి సౌదీకి నిరంతరం ఎదురవుతున్న దాడులు
- ఆయుధాల విక్రయంపై కాంగ్రెస్ కు ఇప్పటికే సమాచారమిచ్చిన ట్రంప్ ప్రభుత్వం

2లో

ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు

- రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్టు అయ్యన్న ప్రకటన
- వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నానని వెల్లడి
- ఈ మూడేళ్ల కాలంలో తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్న అయ్యన్న

టీచర్ స్థానాన్ని మరో టీచర్ తోనే భర్తీ చేయగలం: సీఎం చంద్రబాబు

2లో

- విజయవాడలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరు
- సీఎంగా మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేశానని వెల్లడి
- టెక్నాలజీ పెరిగినా గురువు స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని స్పష్టం
- చిన్నప్పుడు టీచర్ చేతిలో దెబ్బలు తిన్న విషయాన్ని గుర్తుచేసుకున్న సీఎం
- తల్లిదండ్రుల తర్వాత విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దేది గురువేనని వ్యాఖ్య

ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

ఎస్సీ, ఎస్టీల ఆర్థిక సాధికారతకు సమగ్ర కార్యాచరణ

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ఏజెన్సీ ప్రాంతాల్లో అవకాశాలు కాదు... అవగాహన లేకే వెనుకబాటుతనం
- ఎస్సీ, ఎస్టీ హైపవర్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి,: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి విచారణ వేగంగా జరిపి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా మిగతా 2 లో

2లో

బ్యాంకుల్లో భారీగా నగదు..

ఆర్‌బీఐ కీలక నిర్ణయం

- రూ.7 లక్షల కోట్లను వెనక్కి తీసుకోనున్న ఆర్‌బీఐ
- 30 రోజుల రివర్స్ రెపో వేలం నిర్వహణ
- బ్యాంకింగ్ వ్యవస్థలో రూ.10.5 లక్షల కోట్ల మిగులు
- ఎన్నారైల నుంచి భారీగా డాలర్ డిపాజిట్లు

ఇచ్ఛాపురం ఇక 'గేట్‌వే ఆఫ్ ఏపీ'..

అభివృద్ధిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- సమీపంలోని ములపేట పోర్టుకు అనుబంధంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి
- ఇచ్ఛాపురం, పలాస ప్రాంతాల్లో రోడ్లు, ఆర్వోబీల నిర్మాణంతో మౌలిక సదుపాయాల కల్పన
- ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేస్తామని హామీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రవేశ ద్వారంగా (గేట్‌వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్) పేరొందిన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మిగతా 2 లో

కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

కేసీఆర్ వైఖరికి నిరసనగా 6న ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ మహా ధర్నా

- వెయ్యి రోజులుగా సభకు రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపణ
- ధర్నాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను వివరిస్తామన్న మంత్రులు
- సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని అయన అభిప్రాయపడ్డారు. మిగతా 2 లో

రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్

- విద్యాశాఖలో కీలక మార్పులు.. టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ
- బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం
- సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్
- పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ

హైదరాబాద్: రెండు సంవత్సరాలపాటు సహకరించి వెసులుబాటు కల్పిస్తే పీఆర్సీ, ఇంక్రిమెంట్ల వంటి ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. నిరుపేదల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టిన ఈ దశలో తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఒక దిక్సూచిలా నిలబెట్టడానికి ఉపాధ్యాయులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొడంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో మిగతా 2 లో

సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?

- రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం
- వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సమస్యలను గాలికొదిలేసి వేడుకలు జరుపుకుంటున్నారంటూ హరీశ్ విమర్శ
- ప్రభుత్వం కుంభకోణాలమయం అయిందని ఆరోపణ

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వేడుకలను జరుపుకోవడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. మిగతా 2 లో

2లో

లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్న కేటీఆర్

420 మోసాలకు గాను రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్

మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని ఆరోపణ

RNI : APTEL/25/A0108
మహా న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక

సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?
రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వేడుకలను జరుపుకోవడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకుని సంబరాలు చేసుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల తీరు 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్న చందంగా తయారైందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగిస్తున్న పరిపాలనా విధానాన్ని, ఆయన పనితీరును ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కుంభకోణాలమయంగా మారిపోయిందని హరీశ్ రావు ఆరోపించారు. హామీలు నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తుంటే, బాధ్యతారాహిత్యంగా కేసీఆర్ రాజీనామా చేయాలనడం విడ్డూరంగా ఉందన్నారు. రాజీనామా చేయాల్సింది కేసీఆర్ కాదని, ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డేనని తేల్చిచెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల ఆవేదన, జీఓ 97 రద్దు, రైతాంగానికి నమ్మకమైన ఉచిత విద్యుత్ సరఫరా వంటి కీలక ప్రజా సమస్యలే ఎజెండాగా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ గళమెత్తుతుందని తెలిపారు. సభలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు అధినేత కేసీఆర్ బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పూర్తి దిశానిర్దేశం చేస్తారని హరీశ్ రావు స్పష్టం చేశారు.

కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీనే గడగడలాడించిన తెలంగాణ యువశక్తికి రేవంత్ రెడ్డి ఓ లెక్కే కాదన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వడం మానేసి లూటీఫికేషన్‌లు నడుపుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలంటున్న కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా, లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసిన 420 రకాల మోసాలకు గానూ రేవంత్ రెడ్డి 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు రాబోతున్నాయని హెచ్చరించారు. మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమ ప్రభుత్వం 2.32 లక్షల ఉద్యోగాలు ఇస్తే, ఈ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చినవి కేవలం 16 వేల ఉద్యోగాలేనని చెప్పారు. ఉద్యోగాల కల్పనపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా..
వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు. మరోవైపు, నేడు (సెప్టెంబరు 6) నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ అధ్వర్యంలో 'బీసీ ఐక్య వేదిక సదస్సు' నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే, వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

టీచర్ స్థానాన్ని మరో టీచర్ తోనే భర్తీ చేయగలం

అమరావతి: రాష్ట్ర అభివృద్ధికి ఉపాధ్యాయ నియామకాలు అత్యంత కీలకమని, అందుకే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేశానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడలో శనివారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో అయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏళ్ల తరబడి సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు న్యాయం చేసేందుకు, న్యాయపరమైన చిక్కులను అధిగమించి మెగా డీఎస్సీని నిర్వహించి ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, భక్తవత్సలం అనే గురువు చేతిలో తాను దెబ్బలు తిన్నానని చెప్పారు. అయితే, గురువుల వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని అన్నారు. భారతీయ సంస్కృతిలో "మాతృదేవో భవ, పితృదేవో భవ" తర్వాత "ఆచార్య దేవో భవ" అని గురువుకే అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. విద్యార్థులు ఎక్కువ సమయం పాఠశాలలోనే గడుపుతారని, వారిలో దాగి ఉన్న శాస్త్రవేత్తలను, క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రూపంలో ఎన్ని మార్పులు వచ్చినా, ఒక ఉపాధ్యాయుడి స్థానాన్ని మరో ఉపాధ్యాయుడు మాత్రమే భర్తీ చేయగలరని చంద్రబాబు అన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాల్లోని పాఠాలే కాకుండా, బయటి ప్రపంచం గురించి కూడా నేర్చుకోవాలని, ఈ విషయంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. గతంలో తాను సీఎంగా ఉన్నప్పుడు ఐటీ విప్లవానికి శ్రీకారం చుట్టానని, టెలికాం రంగంలో అప్పటి ప్రధాని వాజ్‌పేయి సహకారంతో కీలక సంస్కరణలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. దాని ఫలితంగానే హైదరాబాద్ నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా మారిందని, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు సత్తా చాటుతున్నారని అన్నారు. అమెరికా, ఆసియా దేశాల అభివృద్ధికి జ్ఞానమే పునాది అని, రాబోయే 10-15 ఏళ్లలో భారత్ స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఒకప్పుడు సిద్ధాంతాలకు ప్రాధాన్యం ఉండగా, ఇప్పుడు పోటీతత్వం పెరిగి విలువలు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇచ్ఛాపురాన్ని తీర్చిదిద్దుతామన్న
కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రవేశ ద్వారంగా (గేట్‌వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్) పేరొందిన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సమీపంలోని ములపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణం వేగంగా సాగుతున్న నేపథ్యంలో, దానికి అనుబంధంగా ఇచ్ఛాపురం ప్రాంతంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పోర్టు ఆధారిత పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావడం ద్వారా స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన వివరించారు. ఇప్పటికే ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి గుర్తుచేశారు. ప్రధానంగా రహదారుల నిర్మాణం, రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్ఓబీ) ఏర్పాటు, ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ వంటి ప్రాజెక్టులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మూలపేట పోర్టు, అనుబంధ పరిశ్రమలు, ఆధునిక రవాణా సౌకర్యాలతో ఉత్తరాంధ్ర సరిహద్దు ప్రాంతాన్ని రాష్ట్రానికే తలమానికంగా, ఒక ముఖ్యమైన వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం
బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం

ఢిల్లీ: ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని అత్యంత స్ఫూర్తిదాయకమైన, తెలివైన నేతల్లో మోదీ అగ్రగామి అని అభివర్ణించిన ఆయన... మోదీతో భేటీ కావడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోని పలువురు అగ్రనేతల ప్రసంగాలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతాయని... కానీ ప్రధాని మోదీ మాట్లాడితే ఆయన చెప్పిన దార్శనికతను అనుసరించాలనే నమ్మకం, స్ఫూర్తి కలుగుతాయని వ్యాఖ్యానించారు. విశ్వవేదికపై భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని కొనియాడిన బెల్జియం ప్రధాని... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను బెల్జియం ఒక విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇదే సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు, టారిఫ్‌లపై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియని అస్థిరత వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడుతుందని... స్వేచ్ఛా వాణిజ్యం, బలమైన ద్వైపాక్షిక భాగస్వామ్యాల ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా చూడాలని, ప్రత్యేక సెషన్ కోర్టులు, స్పెషల్ కోర్టుల్లో కేసులను రేషనలైజ్ చేసి పరిష్కరించాలని సీఎం సూచించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, తప్పు చేసిన వారికి శిక్షపడేలా వ్యవస్థ పనిచేయాలని స్పష్టం చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు, సంక్షేమంపై రాష్ట్రస్థాయి అత్యున్నత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వైద్యారోగ్యం తదితర అంశాలపై సీఎం కీలక సూచనలు చేశారు. గుంటూరు, అనంతపురం, తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలకు సంబంధించి ఎక్కువ కేసులు నమోదైన అంశంపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. కేసుల సంఖ్యతో పాటు వాటి స్వభావం, కారణాలు, పరిష్కారానికి పడుతున్న సమయం వంటి అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. కేసుల పరిష్కారం వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితులకు అందుతున్న పరిహారం సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిహారంతో పాటు హౌసింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా బాధితులకు త్వరితగతిన అందించాలని సూచించారు.

ఎప్పటికప్పుడు జిల్లా, డివిజన్ స్థాయి సమావేశాలు

జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు ఇంకా 131 పెండింగ్‌లో ఉండటంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా ఈ సమావేశాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక వెలువడి రెండున్నర దశాబ్దాలు పూర్తయిన నేపథ్యంలో అప్పటి పరిస్థితులు, ప్రస్తుతం వచ్చిన మార్పులను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. గతంలో ఉన్నట్టుగా రెండు గ్లాసుల విధానం, దేవాలయాల్లోకి ప్రవేశం వంటి వివక్షలు ఇప్పుడు లేవని ..ఎస్సీ, ఎస్టీల్లో ఆర్థిక సాధికారత కల్పించడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంచేలా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో ఇంక్లూజివ్ గ్రోత్ సాధించేలా కృషి చేయాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులను ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుతున్న హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడం వల్ల మరింత ప్రయోజనం కలిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలోని విద్యాసంస్థల నుంచి కనీసం 5 నుంచి 10 శాతం మంది విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా నాణ్యమైన విద్య అందించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటువంటి మంచి అంశంపైనా కొన్ని పార్టీలు వివాదం సృష్టిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుని ప్రగతి సాధించకూడదన్న ఉద్దేశంతోనే వారు ఈ అంశాన్ని వివాదం చేస్తున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు.

ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఉపాధి కార్యక్రమాలు

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని సంక్షేమ పథకాలలో లీకేజీలు లేకుండా చూస్తూ ఆయా నియోజకవర్గాన్ని ఓ మోడల్ గా అభివృద్ధి చేసేలా అంతా సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పీ4, ఎంబీకే 10-20 వంటి కార్యక్రమాలను సమర్థంగా వినియోగించుకుంటే ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ వంటి వాణిజ్య పంటలు, అటవీ ఉత్పత్తుల ద్వారా గిరిజనుల ఆదాయాలను పెంచే అవకాశాలను వినియోగించుకోవాలని వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో అవకాశాలు లేక కాదు.. అవగాహన లేక మాత్రమే వెనుకబాటుతనం ఉంటోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, వాటిని ఆదాయ వనరులుగా మార్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల హాస్టళ్లలో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయాలని... విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, మౌలిక వసతులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ యువత నైపుణ్యంపై దృష్టి పెట్టి స్థానికంగా ఉద్యోగాలతోపాటు విదేశాల్లోనూ అవకాశాలు దక్కించుకునేలా ప్రయత్నిస్తామన్నారు. గత పాలనలో ఎస్సీఎస్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని కూటమి ప్రభుత్వం వచ్చాకే వాటిని పునరుద్ధరించామని వివరించారు.

ఫిర్యాదులపై తక్షణ స్పందన

ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లలో టీచర్లు నివాసం ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కొండ్రు మురళి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సీఎం తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ గ్రామాలు, రహదారులపై హరిజన వాడ అనే పేర్లను మార్చాలంటూ పూతలపట్టు శాసనసభ్యుడు మురళీమోహన్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై తక్షణమే చర్యలు చేపడతామని సీఎం స్పష్టం చేశారు. గిరిజనులు ట్రైకార్ రుణాలను పెంచాలని వచ్చిన అభ్యర్థనపైనా సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి మంత్రులు డీబీవీ స్వామి, వి.అనిత, జి. సంధ్యారాణి, ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్ సహా రాష్ట్ర వ్యాప్త ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల శాసనసభ్యులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

మొదటి పేజీ తరువాయి

కొడంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మంత్రి దామోదర రాజనర్సింహ గారు, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు గారు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి ముఖ్యమంత్రి గారు పుష్పాంజలి ఘటించి ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, "ఆర్థిక వెసులుబాటును బట్టి ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం. మిగతా శాఖలతో పోల్చితే విద్యా శాఖ ఆదర్శంగా నిలబడాలి. పిల్లల భవిష్యత్తుకు మార్గదర్శకులు మీరే. రెండేండ్లు సమయం ఇవ్వండి. రాష్ట్రంలోని ప్రతి ఉపాధ్యాయుడికి విజ్ఞప్తి చేస్తున్నా. రెండేండ్లలో సమస్యలన్నింటినీ సామరస్యంగా మీరు అదక్కుండానే పరిష్కరించే బాధ్యత నాది" అని స్పష్టం చేశారు. "తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఒక రోల్ మాడల్‌గా నిలబెడుదాం. అందుకు కథానాయకులు ఉపాధ్యాయులే. అందుకు ఉపాధ్యాయులంతా పునరంకితం కావాలి. ఇంట్లో సొంత పిల్లలను ఏ విధంగా తీర్చిదిద్దాలనుకుంటున్నారో మీ వద్ద చదువుకుంటున్న విద్యార్థుల విషయంలోనూ అంతే శ్రద్ధ పెట్టాలి. ఉపాధ్యాయులపై నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది. ప్రభుత్వ సర్వీసులో మీరు 30 ఏళ్లకు పైగా సేవలందిస్తారు. రాజకీయ నాయకులం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మీముందుకొచ్చి పరీక్షలు రాయాల్సిందే. నేను చెప్పిన ప్రకారం చేయకుండా ఉంటే.. నిర్ణయం తీసుకోవలసింది మీరే. అందుకు మార్కులు వేయాల్సిందీ మీరే. మీ చేతిలోనే కలం ఉంది. మీ చేతిలోనే బలం ఉంది" అని ముఖ్యమంత్రి గారు వ్యాఖ్యానించారు. "ఉపాధ్యాయులే వీధుల్లోకి వస్తే ప్రభుత్వానికి, రాష్ట్రానికి శుభ సూచకం కాదు. మిగతా శాఖలు వేరు. పిల్లల భవిష్యత్తుకు నిర్దేశకులు మీరు. మీరే ధర్నాలు చేస్తానంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయి. ముఖ్యమంత్రిగా విజ్ఞప్తి చేస్తున్నా. రెండేళ్లు సమయం ఇవ్వండి. ఉపాధ్యాయులు, లెక్చరర్లకు అణాపైసా కష్టం రానివ్వను. పీఆర్సీ, ఇంక్రిమెంట్‌లతో పాటు మిగతా సమస్యలు వేటిలోనూ చిన్న కష్టం రానివ్వను. సలహాదారు కేశవరావు గారితో కూర్చొని మాట్లాడండి. నన్ను విశ్వసించి సహకరించండి" అని విజ్ఞప్తి చేశారు. "గత ప్రభుత్వంలో పదేండ్ల పాటు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారు. విధ్వంసం చేశారు. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించే శక్తి ఉపాధ్యాయులపైనే ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో 80 వేల అడ్మిషన్లు పెరిగాయంటే ఆ గొప్పతనం ఉపాధ్యాయులదే. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు సంబంధించి ఎలాంటి వివాదం లేకుండా బదిలీల ప్రక్రియ పూర్తి చేశాం. జీవో 317 కింద తలెత్తిన సమస్యలను పరిష్కరించాం. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు కల్పించాం. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులే కాదు ఉత్తమ విధానాలను అధ్యయనం చేయడానికి ఉపాధ్యాయులను విదేశాలకు పంపించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా కమిషన్ నియమించి ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురావడానికి ప్రయత్నం చేసింది. ఉపాధ్యాయుల ఆలోచనలను పరిగణలోకి తీసుకుని సాంకేతిక నైపుణ్యంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నాం. ప్రభుత్వ విధానంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలి. మనమంతా లక్షలాది విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఉన్నాం. అందరం కలిసికట్టుగా పనిచేద్దాం. సహకరించండి. నిస్సందేహంగా ఈ ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరిస్తుంది" స్పష్టంగా చెప్పారు. "జాతీయ విద్యా విధానంతో విద్యా రంగంలో ఎన్నో మార్పులొస్తున్నాయి. మనం కూడా విధానాలు మార్చుకోవాలి. నిరుపేద పిల్లలు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆశిస్తున్నారు. కాలం తీరిపోయిన విద్యా విధానంతోనే వెళదామా. అప్ డేటెడ్ విద్యా విధానాన్ని అందిపుచ్చుకుందామా?. పాలిటెక్నిక్ కాలేజీలు టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఉంది. ప్రపంచంలోనే అత్యుత్తమ నాలెడ్జ్ సెంటర్లుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పాలిటెక్నిక్ విద్యను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తెస్తే, ప్రైవేటీకరణ చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేశారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చడం వల్ల ఈరోజు ఫలితాలను చూస్తున్నాం. పాల

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక

యనమలచింతలో టీడీపీకి జోష్..

భూపేష్ సుబ్బరామిరెడ్డి, శివనారాయణ రెడ్డి సమక్షంలో పలువురు పార్టీలో చేరిక

కడప జిల్లా/కొండాపురం, మహి న్యూస్: కొండాపురం మండలం యనమలచింత గ్రామంలో తెలుగుదేశం పార్టీకి కొత్త ఉత్సాహం నెలకొంది. రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు దేవగుడిలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కడప పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి, మండల ఇన్‌చార్జి శివనారాయణ రెడ్డి సమక్షంలో నూతనంగా పార్టీలో చేరిన వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శ్రీరాములు, పవన్ కుమార్, అశోక్, రాము, ప్రసాద్ తదితరులు ఉన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా పనిచేస్తామని నూతనంగా చేరిన వారు పేర్కొన్నారు. ఈ చేరికలతో యనమలచింత గ్రామంలో టీడీపీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంది.

విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అండ

అన్నమయ్య జిల్లా, మహి న్యూస్, సెప్టెంబర్ 5 : సంబేపల్లి మండలంలో ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన కుటుంబానికి రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అండగా నిలిచారు. ఘటనపై స్పందించిన మంత్రి బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు ఈరోజు బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జనార్దన్ రెడ్డి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి తో కలిసి అందజేశారు. కష్టకాలంలో ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని మంత్రి తెలిపారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించే హామీని కూడా త్వరితగతిన అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల కష్టాల్లో వారికి తోడుగా నిలిచి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈనెల 7న జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశము

మదనపల్లి, మహి న్యూస్, సెప్టెంబరు 5: ఈనెల 7వ తేదీ సోమవారం మదనపల్లె కలెక్టరు వారి కార్యాలయము మినీ కాన్ఫెరెన్స్ హాలు నందు సాయంత్రం 05.30 గంటలకు జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశమును అన్నమయ్య జిల్లా కలెక్టరు వారి అధ్యక్షతన నిర్వహించబడునని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ మరియు సాధికారత అధికారి దామోదర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున జిల్లాలోని జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సభ్యులు మరియు సంబంధిత జిల్లా అధికారులు అందరూ తగిన సమాచార నివేదికలతో సదరు సమావేశానికి తప్పక హాజరు కావలసినదిగా ఆ ప్రకటనలో కోరారు.

శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో మంత్రుల ప్రత్యేక పూజలు

అన్నమయ్య జిల్లా, మహి న్యూస్, సెప్టెంబర్ 05: శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాది కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమంలో మంత్రులు పాల్గొనడంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి, వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ దామలచెర్ల సత్య, అజ్జర్వర్ అనిత యాదవ్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న పులుపుతూరి సుజాత

రాయచోటి, మహిన్యూస్, సెప్టెంబరు 5 : మదనపల్లెలో జరిగిన గురుపూజోత్సవము సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, డీఈవో సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా పులుపుతూరి సుజాత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్నారు. రాయచోటి మండలం దూళ్ళవారి పల్లె గ్రామంలోని పులుపుతూరి వెంకటరమణ నారాయణమ్మల రెండవ సంతానం పులుపుతూరి సుజాత. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సుజాత మాట్లాడుతూ అవార్డు రావడంతో నామీద మరింత బాధ్యత పెరిగిందన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

గాలివీడు: సెప్టెంబర్ 5(మహి న్యూస్): స్థానిక శ్రీ రవి చంద్ర సీబీఎస్ఈ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు షింటో ఇమ్మానెయిల్, సైజు థామస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మంచి విలువలు, క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దే గురువుల సేవలు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లీజా జాయ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను దేశాన్ని ఉద్ధరించే.. మహోన్నత మూర్తులుగా తీర్చేది గురువులే..!!

జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా జిల్లాలో అత్యుత్తమ సేవలందించిన 30 మంది గురువులకు ఉత్తమ పురస్కారాల ప్రదానోత్సవం

కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 5: విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా.. దేశాన్ని ఉద్ధరించే మహోన్నత మూర్తులుగా.. తీర్చే నేర్పరితనం, గొప్పతనం ఒక్క గురువులకే సాధ్యం అని.. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా అభివర్ణించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లోని సభాభవన్ లో జరిగిన గురుపూజోత్సవం – 2026 వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా తోపాటు.. డిఆర్వో మల్లికార్జునుడు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానుప్రకాశ్, జిల్లా విద్యాశాఖాధికారి డా. శంశుద్దీన్, సమగ్రశిక్ష అభియాన్ ఏపిసి అనురాధ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతిని వెలిగించి సభను ప్రారంభించిన ముఖ్య అతిథులు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్

చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం జేసీ డా. నిధీమీనా మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్.. ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలందించారని.. విద్యా వ్యాప్తికి, విజ్ఞానానికి అత్యంత ప్రాధాన్యతను.. ఆదరణను అందించిన మహోన్నత మూర్తి జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా.. ప్రభుత్వం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ.. తమకు విద్యను, జ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను ఎప్పటికీ మరిచిపోరాదని, మంచిని బోధించి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు దైవంతో సమానం అన్నారు. జన్మను ఇచ్చేది తల్లిదండ్రులయితే.. వారిని ప్రయోజకులుగా తీర్చి దిద్దేది గురువులు అన్నారు. గురువులు దైవంతో సమానం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి గురువు కూడా ఒకప్పుడు విద్యార్థే.. అని, ఇక్కడ ఉన్న వారందరూ గురువుల వద్ద అభ్యసనం చేసి వచ్చి.. ఈ స్థాయికి చేరినవారే అని గుర్తు చేశారు. గురువులు లేనిదే విద్య, విజ్ఞానం, అభివృద్ధి, గమ్యం లేదని.. విద్యార్థుల గమ్యాన్ని నిర్దేశించేది గురువులేనని.. అటువంటి గురువులకు ఈ సమాజంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉందని జేసీ తెలిపారు. డిఆర్వో మల్లికార్జునుడు మాట్లాడుతూ... చిన్న వయసు నుండే ప్రతి బిడ్డ మీ వద్ద చదువుకుంటారని మీరు చెప్పే చదువులే వాళ్లకు దిశా నిర్దేశం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే ఉద్దేశంతో విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి.. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నారన్నారు. ఏ పేద విద్యార్థి చదువుకు దూరం కాకూడదని విద్యా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని.. ప్రభుత్వం చేస్తున్న కృషికి.. ప్రతి ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. నేటి సమాజంలో ఉన్నత స్థాయిలో చదువులకు, ఉద్యోగాలకు విదేశాలకు వెళ్లాలన్నా ప్రాంతీయ భాష, మాతృభాషతో పాటు ఆంగ్ల మాధ్యమంపై, నైపుణ్య విలువలు, సాంకేతికతను కూడా తప్పనిసరిగా అలవర్చుకోవాలి కోరారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా విద్యార్థి ఓటమి సమయంలో ధైర్యం చెప్పి, సరైన మార్గాన్ని చూపించి ముందుకు నడిపించేది గురువు మాత్రమే. సాంకేతికత సమాచారాన్ని అందించగలదు కానీ విద్యార్థిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేది ఉపాధ్యాయుడే అన్నారు. గ్రంథాలయ చైర్మన్ భానుప్రకాశ్ మాట్లాడుతూ... సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా విద్యార్థికి సరైన దిశానిర్దేశం చేసి, ఓటమి సమయంలో ధైర్యం చెప్పి ముందుకు నడిపించేది గురువు మాత్రమే. సాంకేతికత సమాచారాన్ని అందించగలదు కానీ విద్యార్థిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, సమస్యలను అధిగమించే మార్గాన్ని చూపించేది ఉపాధ్యాయుడే అన్నారు. తరగతి గదిలో విద్యార్థుల సామాజిక, ఆర్థిక నేపథ్యాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయుడు ఎలాంటి భేదభావాలకు తావివ్వకుండా అందరినీ సమానంగా తీర్చిదిద్దుతాడు. తన విద్యార్థుల్లో ఒకరు వైద్యుడు, మరొకరు శాస్త్రవేత్త, ఇంకొకరు ఉన్నతాధికారి కావాలనే ఆశయంతో వారికి విద్యాబోధన చేస్తాడన్నారు. విద్యార్థి సాధించే ప్రతి విజయాన్ని గురువు తన విజయంగా భావిస్తాడు. విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది వేసే నిస్వార్థ సేవకుడు ఉపాధ్యాయుడు. భవిష్యత్తులో ఏ స్థాయికి ఎదిగినా తమ గురువుల ఆశీస్సులు, మార్గదర్శకత్వాన్ని విద్యార్థులు ఎప్పటికీ మరువకూడదు. అదేవిధంగా దేశ ప్రగతిలో వ్యవసాయ రంగం, రైతుల పాత్రను కూడా విస్మరించరాదు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తే దేశ ప్రగతిపై ప్రభావం పడుతుంది. రైతులు, ఉపాధ్యాయులు దేశ నిర్మాణంలో కీలకమైన శక్తులని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి డా. శంశుద్దీన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలో మొదటి గురువు తల్లే. తల్లి ఒడిలోనే మనిషి తొలి మాట, తొలి అడుగు, మంచి--చెడుల మధ్య తేడాను నేర్చుకుంటాడు. ఆ తర్వాత విద్యార్థి జీవితానికి సరైన దిశానిర్దేశం చేసి, భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడన్నారు. సాంకేతికత సమాచారాన్ని అందించగలదు కానీ విద్యార్థి ఓటమి సమయంలో ధైర్యం చెప్పి, "నేనున్నాను" అంటూ ముందుకు నడిపించేది గురువు మాత్రమే. విద్యార్థి సాధించే ప్రతి విజయాన్ని తన విజయంగా భావించే నిస్వార్థ వ్యక్తి ఉపాధ్యాయుడేనన్నారు. అందుకే జీవితంలో తొలి గురువైన తల్లిని, మన భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయులను ఎప్పటికీ గౌరవించాలని కోరారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు అందరికీ పూజనీయులే అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా వివిధ రంగాలలో సేవ చేసిన వారిని గుర్తించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో మరింత మంది ఈ కోవలేకి వచ్చే విధంగా మీరందరూ నాణ్యమైన విద్యా బోధన చేసి.. పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన తెలిపారు. జిల్లా ఎస్ఎస్ఏ ఏపిసి అనురాధ మాట్లాడుతూ... విద్య తో పాటు నైతిక విలువలు సంస్కారవంతమైన లక్షణాలు తో కూడిన విద్యా బోధన చేయాలని ప్రపంచంలో చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదన్నారు. తల్లిదండ్రుల పేదరికం పోవాలన్నా వారికి సమాజంలో మంచి గౌరవం దక్కలన్న విద్యార్థులకు మంచి స్థానం రావాలన్నా చదువు ఒకటే మార్గం అన్నారు. చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదని అటువంటి చదువు కోసం గురువులందరు పాటుపడాలన్నారు. గురువులంటే ధైర్యం, నమ్మకం, ఆచరణ, ఆదరణ వేదం, శాసనం అని.. గురువులందరూ పాఠశాలలో విద్యార్థులను తమ సొంత పిల్లలాగా భావించి విద్యా బోధన చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని ఉత్తమ సేవలు అందించిన 30 మంది ఉపాధ్యాయులు, అధ్యపకులకు.. ముఖ్య అతిథులు ఉత్తమ పురస్కార ప్రదానంతో పాటు.. ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారులు రాజగోపాల్ రెడ్డి, శివప్రసాద్, నాగరాజు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకులు

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లి, మహి న్యూస్, సెప్టెంబర్ 05:- ఉపాధ్యాయులు తరగతి గదిలో పాఠాలు బోధించడానికే పరిమితం కాకుండా విద్యార్థులకు మెంటర్లుగా, మార్గదర్శకులుగా నిలవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. శనివారం మదనపల్లి పట్టణంలోని ఎస్.ఆర్.కె. కన్వెన్షన్ హాలులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

నిశాంత్ కుమార్ తో పాటు మదనపల్లె శాసన సభ్యులు షాజహాన్ బాషా, డీఈవో సుబ్రహ్మణ్యం, సర్వ శిక్ష అభియాన్ ఏడి అనురాధ, ఎంఈఓ లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తరగతి గదిలో పాఠాలు బోధించడానికే పరిమితం కాకుండా విద్యార్థులకు మెంటర్లుగా, మార్గదర్శకులుగా నిలవాలన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. తన జీవితంలోనూ పదో తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వమే సరైన దిశను చూపించిందని తెలిపారు.విద్యార్థులకు మంచి అలవాట్లు అలవర్చడంతో పాటు సరైన కెరీర్ ఎంపికలో మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల్లో వున్న ప్రతిభను గుర్తించి... వాటిని ఏ విధంగా సమాజానికి ఉపయోగపడుతుందో గుర్తించి ముందుకు నడిపేవారే గురువులు అన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న "డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి ఒక్కరికి ప్రేరణ అవుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడమే కాకుండా, బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యం" అని అన్నారు. గురువులు విద్యార్థులలో క్రమశిక్షణ, విలువలను నేర్పడం, సమాజంలో ఒడిదుడుకులను ఎలా ఎదుర్కోవాలో నేర్పిస్తారన్నారు. మద్యం, మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా దుష్ప్రభావాలు, బైక్ రేసింగ్, స్టంట్స్ వంటి చెడు అలవాట్లకు విద్యార్థులు గురికాకుండా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. 'మై స్కూల్ -- మై ప్రైడ్' కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయాలని సూచించారు. తన జీవితంలో మార్గదర్శకత్వం అందించిన ఉపాధ్యాయులు, మెంటర్లకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని జిల్లా కలెక్టర్ పేర్కొంటూ, ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ..

ఉపాధ్యాయ దినోత్సవం కేవలం టీచర్స్ డే మాత్రమే కాదని, దేశ నిర్మాణ దినోత్సవంగా భావించాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. ఉపాధ్యాయులే విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్ది, మంచి సమాజ నిర్మాణానికి పునాదులు వేస్తారని తెలిపారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నేర్పే క్రమశిక్షణ, నడవడిక, మర్యాద, బాధ్యత, మంచి అలవాట్లు జీవితాంతం వారితో ఉంటాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించే వారు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. దేశ ప్రధానమంత్రి నుంచి గ్రామ సర్పంచ్ వరకు ప్రతి ఒక్కరి విజయం వెనుక ఒక ఉపాధ్యాయుడి కృషి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేయాలని, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. మదనపల్లె విద్యా రంగానికి ప్రత్యేక గుర్తింపు కలిగిన ప్రాంతమని, శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన జెడ్పీ హైస్కూల్, బీటీ కళాశాల వంటి విద్యాసంస్థలు ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాయని చెప్పారు. పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. విద్యావంతుల సంఖ్య పెరిగినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అతిథులు 60 మంది ఉపాధ్యాయులను పేరుపేరునా ఆత్మీయంగా పలకరిస్తూ ఘనంగా సన్మానం చేశారు. అంతకుముందు పీపుల్స్ స్కూల్ బి కొత్తకోట,చైతన్య ఆశ్రమం మదనపల్లి,ఆర్ బి డ్యాన్స్ స్టూడియో మదనపల్లి,గీతా వాణి స్కూల్ మదనపల్లి,జడ్పీ హైస్కూల్ బసినికొండ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఈఓ కె.సుబ్రహ్మణ్యం,సర్వ శిక్ష అభియాన్ ఏడి అనురాధ, డిప్యూటీ డిఈఓలు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తలముడిపి గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ

గాలివీడు:సెప్టెంబర్05(మహి న్యూస్): గాలివీడు మండలం తలముడిపి గ్రామ పంచాయతీలో శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలోని ఓటరు జాబితాలో కులాల వారిగా ప్రదర్శించి ప్రజల పరిశీలన అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓటు జాబితాల పేర్లు వివరాలను ప్రజలు పరిశీలించుకునేలా అధికారులు చర్యలు చేపట్టారు జాబితాలో పేర్లు లేని అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు తప్పులు లేదా అభ్యంతరాలు ఉన్నట్లు అయితే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామ సభలో పంచాయతీ అధికారులు, బిఎల్ఓలో, ప్రజలు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేలా ప్రజల తమ వివరాలను పరిశీలించుకోవాలని అధికారులు తెలిపారు.

మానవతా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ప్రతిభావంతులకు పురస్కారాలు...

డా. కే. యస్. వి. కృష్ణారావు.

కడప మహి న్యూస్ సెప్టెంబర్ 5.: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, కడప, వైఎస్ఆర్ జిల్లా ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప రసాయన శాస్త్ర విభాగపు ఆచార్యులు, విభాగాధిపతి మరియు బోర్డ్ ఆఫ్ స్టడీస్ అధ్యక్షులు అయిన డాక్టర్ కె.ఎస్.వి. కృష్ణారావు గారికి విశిష్ట సేవలకు గుర్తింపుగా 2026 సంవత్సరపు ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. సంస్థ వ్యవస్థాపకులు శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేధావులు బలమైన మంచి జాతిని నిర్మిస్తారని నిర్వాహకులు తెలిపారు. మానవత సంస్థ ఈ నినాదంతో విద్యారంగంలో సేవలందిస్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, విద్యా విభాగ అధ్యక్షులు, సంచాలకులు, విభాగ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

వివిధ మహిళ చట్టాలపై అవగాహన సదస్సు... హరిబాబు

కడప మహి న్యూస్ సెప్టెంబర్ 5: కడప నగరంలోని ఓబులరెడ్డి కాలనీ నందు ఈరోజు జిల్లా న్యాయ సేవా సంస్థ (డి.ఎల్.ఎస్.ఏ) ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భాగంగా ప్రజలకు పి.ఎల్.సి, వినియోగదారుల చట్టం, సీనియర్ సిటిజన్ చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యలను పి.ఎల్.సి ద్వారా పరిష్కరించుకోవాలని న్యాయవాదులు సూచించారు. ఉచిత న్యాయ సహాయం పొందే విధానాన్ని కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఈ.డి.సి.ఎస్ న్యాయవాదులు హరిబాబు, నీలకంఠేశ్వర్ రెడ్డి, దశరథరామిరెడ్డి, దొరబాబు తదితరులు పాల్గొని ప్రజల సందేహాలను నివృత్తి చేశారు.

RNI : APTEL/26/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక

ఓటు హక్కు ఎవరూ కోల్పోకూడదు

వీర్లగునపాడులో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం

ఓజిలి, సెప్టెంబర్ 5, 2026 । మహి న్యూస్ ప్రత్యేక కథనం: తిరుపతి జిల్లా ఓజిలి మండలంలోని వీర్లగునపాడు గ్రామంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు ఓటర్ల జాబితాలో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో తప్పులు లేదా వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించిన ఓటర్ల నుంచి సంబంధిత పత్రాలను స్వీకరించి, వాటిని ఒక్కొక్కటిగా పరిశీలించి ధృవీకరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు హక్కు సక్రమంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నారాయణరెడ్డి మాట్లాడుతూ, “అర్హత ఉన్న ఏ ఒక్కరూ తమ ఓటు హక్కును కోల్పోకూడదనే ఉద్దేశంతోనే ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి, సంబంధిత ఆధారాలను పరిశీలించి సరిచేసే ప్రక్రియను పారదర్శకంగానిర్వహిస్తున్నాం” అని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్, మహిళా విభాగం పోలీస్ పుష్ప, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, తలారి నిడిగింటి వెంకటేశ్వర్లుతో పాటు గ్రామస్తులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా తమ వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత పత్రాలతో అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని అధికారులు సూచించారు.

సెయింట్ ఫ్యాట్రిక్స్ అకాడమీలో ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం

(మహిన్యూస్ రావులపాలెం సెప్టెంబర్ 5) : రావులపాలెం సెయింట్ ఫ్యాట్రిక్స్ అకాడమీలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ బినోయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని కమ్యూనిటీ లీడర్ రెవరెండ్ బ్రదర్ బోస్కో తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవరెండ్ బ్రదర్ బినోయ్ మాట్లాడుతూ వృత్తులన్నిటిలోకి ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం ఎంతో

అనందదాయకమని అయన ఉపాధ్యాయునిగా వృత్తిని ప్రారంభించి ఆ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మహనీయుడని అన్నారు.ఉత్తమమైన సమాజాన్ని స్థాపించడంలో ఉపాధ్యాయుడు పాత్ర ప్రధానమైనదని వైద్యుడు లేకపోతే ఆరోగ్యము లేదు, పోలీసు లేకపోతే రక్షణ లేదు, న్యాయవాది లేకపోతే న్యాయం లేదు కానీ ఉపాధ్యాయుడు లేకపోతే ఈ సమాజమే లేదు అని అన్నారు. ప్రతి

విద్యార్థి కూడా గురువులను పూజించాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా విచ్చేసిన కమ్యూనిటీ లీడర్ రెవరెండ్ బ్రదర్ బోస్కో మాట్లాడుతూ తల్లి , తండ్రి , గురువు , దైవం అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తర్వాత అంతటి గౌరవాన్ని పొందేది ఒక్క గురువు మాత్రమేనని అటువంటి గురువులను మనం సన్మానించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఉన్నత పదవులలో ఉన్న వారు గురువును సృష్టించలేరు కానీ గురువు ఉన్నత పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరిని కూడా సృష్టించగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ స్పోర్ట్స్ సెక్రటరీ రెవరెండ్ బ్రదర్ శశి రాజు, కోఆర్డినేటర్లు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా విద్యార్థులే నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా విద్యార్థులు ధరించిన ఉపాధ్యాయుల వేషధారణలు, ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ముమ్మిడివరం నగర పంచాయతీలో రూ.1.66 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

ముమ్మిడివరం,(మహీ న్యూస్) సెప్టెంబర్ 5: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా రూ.1.66 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా 11వ వార్డులోని ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న

కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన చేశారు. రూ.9.04 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఎల్ఈడీ వీధి లైట్ల పనులను ప్రారంభించారు. అలాగే నగర పంచాయతీలోని 20 వార్డుల్లో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు రూ.16.54 లక్షలతో వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమిదేవరపాలెం గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడంతో పాటు, 4వ వార్డులోని డంపింగ్ యార్డులో రూ.1.21 కోట్లతో చేపట్టనున్న తాజా వ్యర్థాల శుద్ధి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మొత్తంగా రూ.1,66,59,046 అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ.. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని, నగర పంచాయతీ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాలయ్య ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసిన శాసనసభ్యులు దాట్ల

తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్ 5: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పటవల పంచాయతీ మాజీ సర్పంచ్ బీర మాలయ్య ఇటీవలే గుండె సమస్య తో ఇబ్బంది పడి వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చారు, ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాలయ్య ఇంటికి వెళ్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు, అయన వెంట తాళ్లరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధూళిపూడి వెంకటరమణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ లేకుముడి లక్ష్మణరావు, మండాల గంగ సూర్యనారాయణ, భజన సత్తిబాబు, దంగేటి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ పాత్ర కీలకమని, ఉపాధ్యాయ పని వృత్తి కాదు, సమాజం రూపు రేఖలు మార్చే శక్తి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, మహి న్యూస్, సెప్టెంబర్ 5: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ పాత్ర కీలకమని, ఉపాధ్యాయ పని వృత్తి కాదని, సమాజం రూపు రేఖలు మార్చే శక్తిని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. అలాంటి ఉపాధ్యాయుల్ని సత్కరించుకోవడం మన బాధ్యత అన్నారు. డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక జెడ్పీ కార్యాలయంలోని ఎన్టీఆర్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మరియు విప్ కంచర్ల శ్రీకాంత్, డిఈఓ లక్ష్మీనారాయణ, సర్వ శిక్ష అభియాన్ పిడి వెంకటరమణ, జడ్పీ సీఈవో రవి ప్రకాష్ నాయుడు, డిప్యూటీ ఈవో ఇందిరా, ఏపీ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ జయప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సత్కరించేందుకు ప్రభుత్వం ప్రతి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులకు దిశానిర్దేశం చేసిందని తెలిపారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో 10 వేలకు పైగా ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, ఈ ఏడాది సుమారు 74 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సత్కరిస్తున్నామని తెలిపారు. ఈ 74 మంది కేవలం సంఖ్య మాత్రమేనని, వారి ద్వారా జిల్లాలో పనిచేస్తున్న మొత్తం 10 వేల మందికి పైగా ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ పాఠశాల విద్యను అభ్యసించారని, ప్రభుత్వ లేదా ప్రైవేటు పాఠశాలల్లో చదివినా, నేడు తాము ఉన్న స్థాయికి చేరుకోవడానికి ఉపాధ్యాయులే ప్రధాన కారణమని పేర్కొన్నారు. 20, 30 సంవత్సరాల క్రితం తమకు విద్యాబోధనతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని, విలువలను నేర్పిన ఉపాధ్యాయులను ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నిజాయితీగా ఉండాలని, సమాజానికి సేవ చేయాలని, తల్లిదండ్రులను గౌరవించాలని, క్రమశిక్షణతో జీవించాలని బోధించడంతో పాటు వారి వ్యక్తిత్వ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఉపాధ్యాయుల మంచి బోధన, మార్గదర్శకత్వం వల్లే నేడు మనమందరం ఈ స్థాయిలో ఉన్నామని, అందువల్ల జీవితంలో ఉపాధ్యాయులను ఎప్పటికీ మరచిపోకూడదని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఆదర్శంగా, రోల్ మోడల్‌గా నిలవాలని సూచించారు. తాము బోధించే ఉపాధ్యాయులు ఎంతో మంచివారని, ప్రతిభావంతులని, నిజాయితీపరులని, క్రమశిక్షణ కలిగిన వారని, తమపై వ్యక్తిగత శ్రద్ధ చూపుతూ మంచి విషయాలను బోధిస్తున్నారని విద్యార్థులు ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో చెప్పే స్థాయిలో ఉపాధ్యాయుల ప్రవర్తన, బోధన ఉండాలని అన్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను మంచి వ్యక్తులుగా గుర్తుంచుకోవడమే ఉపాధ్యాయుల నిజమైన విజయం, సంతృప్తి అని పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి మార్కులు వచ్చినా, రాకపోయినా, మంచి ఫలితాలు సాధించినా, సాధించకపోయినా వారు తమ ఉపాధ్యాయులను జీవితాంతం గుర్తుంచుకోవడమే ఉపాధ్యాయులకు లభించే నిజమైన గౌరవమని అన్నారు. ప్రస్తుత సమాజం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులను ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా పెరుగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో మరింతగా మమేకం కావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంతో పాటు, వారిలో మంచి నైతిక విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి సమాజ నిర్మాణంలో మరింత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

ఎం ఎల్ సి మరియు ప్రభుత్వ విప్ మాట్లాడుతూ

ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు శాసన సభ్యులు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువులకు సమాజంలో అత్యున్నత స్థానం ఉందని, నేటి స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరి జీవితంలో ఒక గురువు పాత్ర తప్పనిసరిగా ఉంటుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లల్లో విలువలు, క్రమశిక్షణ తగ్గుతున్న పరిస్థితులపై ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల గొప్పతనం కేవలం మంచి మార్కులు, ఉత్తీర్ణత శాతం లేదా ర్యాంకులతో నిర్ణయించకూడదని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించే పాఠశాలే నిజమైన ఉత్తమ పాఠశాల అని అన్నారు. మన ఇంట్లో పిల్లలను తల్లిదండ్రులు ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారు, వారికి ఎలాంటి విలువలు నేర్పిస్తున్నారు అనే అంశంపై కూడా తల్లిదండ్రులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలు కేవలం అధిక మార్కులు సాధించడమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా మంచి విలువలు, బాధ్యతాయుతమైన వ్యక్తిత్వంతో ఎదిగేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల గౌరవం, బాధ్యతతో ప్రవర్తించేలా ఉపాధ్యాయులు విద్యను బోధించడంతో పాటు విద్యాబుద్ధులు, నైతిక విలువలు, క్రమశిక్షణ, మానవీయ విలువలను కూడా నేర్పించాలని అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు జీవితంలో అవసరమైన మంచి ప్రవర్తన, సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలను బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఇటీవల విద్యార్థులు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడుతూ హింసాత్మక చర్యలకు పాల్పడిన ఘటనలను ప్రస్తావిస్తూ, పిల్లలు ఎలాంటి వాతావరణంలో పెరుగుతున్నారు, వారికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎలాంటి విలువలను నేర్పుతున్నారనే అంశంపై ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల మార్కులు, ర్యాంకులు, శాతం గురించి మాత్రమే కాకుండా, వారు మంచి ప్రవర్తనతో, క్రమశిక్షణతో, సమాజం పట్ల బాధ్యతతో ఎదుగుతున్నారా లేదా అనే విషయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇతర పిల్లలతో, ముఖ్యంగా ఐఐటి వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చేరిన పిల్లలతో తమ పిల్లలను పోల్చి అనవసరమైన ఒత్తిడికి గురిచేయడం సరికాదన్నారు. పిల్లల వ్యక్తిత్వ వికాసం, విలువలు, క్రమశిక్షణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా, ప్రభుత్వాలు విద్యారంగంలో అమలు చేస్తున్న అనేక వినూత్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ఉపాధ్యాయులు కూడా ఇన్నోవేటివ్ టీచింగ్ పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థులకు బోధన పట్ల ఆసక్తి కలిగించేలా, పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేలా వారిలో ఉత్సాహం, ఆసక్తిని పెంపొందించే విధంగా బోధనా పద్ధతులను రూపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, మానవీయతను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దగలమని ప్రభుత్వ విప్ మరియు శాసన సభ్యులు అన్నారు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు – విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యం

తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబరు 5: రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో కీలక సంస్కరణలను అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ఉదయం తిరుపతి కచ్చపి కళాక్షేత్రంలో భారత మాజీ రాష్ట్రపతి, మహనీయ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్, అడిషనల్ ప్రాజక్ట్ కో ఆర్డినేటర్, సమగ్రశిక్ష భరత్ కుమార్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సమర్థ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో కీలక సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. మారుతున్న కాలానికి, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ రంగాల అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా గత రెండు సంవత్సరాల్లో అర్హులైన ప్రతి విద్యార్థికి, కుటుంబంలో పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా నేరుగా తల్లుల ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేసినట్లు తెలిపారు. తిరుపతి జిల్లాలో మొత్తం 2,58,000 మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందగా, వారిలో 1,72,000 మందికి పైగా ఒకరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న కుటుంబాలకు చెందినవారేనని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టి, ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రాథమిక, ఫౌండేషన్, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి వరకు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా వ్యవస్థను బలోపేతం చేశామన్నారు. ఒకే తరగతి గదిలో వివిధ తరగతుల విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు బోధించే విధానానికి స్వస్తి పలికామని, ఈ సంస్కరణల ఫలితాలు రాబోయే నాలుగైదేళ్లలో స్పష్టంగా కనిపిస్తాయన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన 258 మంది విద్యార్థులకు 'టైనింగ్ స్టార్స్' అవార్డులు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్--టీచర్ మీటింగ్స్ నిర్వహించడం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చి విద్యార్థుల చదువు, ప్రవర్తన, పాఠ్యేతర కార్యక్రమాలు, తోటి విద్యార్థులతో వారి ప్రవర్తన తదితర అంశాలపై చర్చించే అవకాశం కల్పించామన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాల్లోనే కాకుండా క్రీడలు, సంగీతం, నృత్యం, పఠనం తదితర రంగాల్లోనూ రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని,మార్కులు, ర్యాంకులు మాత్రమే విద్యార్థుల ప్రతిభకు కొలమానం కాదన్నారు. క్రీడలు, ఇతర పాఠ్యేతర కార్యక్రమాలు విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి దోహదపడతాయన్నారు. తరగతిలో మొదటి స్థానాల్లో నిలిచే విద్యార్థులపైనే కాకుండా ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు సమాన శ్రద్ధ చూపాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందించాలన్నారు. చిన్న వయస్సు నుంచే ఐఐటీ, సివిల్స్ వంటి పోటీ పరీక్షల పేరుతో విద్యార్థులపై అధిక ఒత్తిడి తీసుకురావడం సరికాదని, విద్యార్థుల ఆసక్తి, సామర్థ్యాలను గుర్తించి సరైన మార్గదర్శకత్వం అందించాలన్నారు. సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు కూడా అధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ పొందాలని సూచించారు. విద్యార్థులు ఇంటర్నెట్, సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయుడి మానవతా స్పర్శ విద్యార్థి జీవితాన్ని మార్చగలదని, సమాజంలో నూతన తరాన్ని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి వారికి సరైన ప్రోత్సాహం అందించడంలో గురువులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది బాధ్యత, తపస్సు, మహత్తరమైన సామాజిక సేవ అని అన్నారు. గత 100 రోజులుగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, రోజువారీ పరీక్షలు నిర్వహిస్తూ వారి విద్యా ప్రగతికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గారి మార్గదర్శకత్వంలో 36 మండలాల్లో 36 రోజుల పాటు 'బడి పిలుస్తోంది' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని, వేసవి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి బడికి దూరమైన పిల్లలను గుర్తించడంతో పాటు, సుమారు 2,500 మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాల బోధనతో పాటు ప్రైస్‌పై శాస్త్రీయ దృక్పథం, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, యోగా, మెడిటేషన్ ద్వారా మానసిక ప్రశాంతత, 'నో డ్రగ్స్' కార్యక్రమాల ద్వారా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులతో సత్కరించడం ద్వారా వారి సేవలను గౌరవిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. "ప్రతి బిడ్డ పాఠశాలకు రావాలి, చదువులో రాణించాలి, సత్ఫలాగా ఎదగాలి. 'ప్రతి బిడ్డ మన బిడ్డ -- ప్రతి పాఠశాల మన బాధ్యత' అనే భావనతో విద్యాశాఖ ముందుకు సాగుతోంది" అని అయన తెలిపారు. అనంతరం జిల్లాలోని 65మంది ఉత్తమ ఉపాధ్యాయులకు దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ మంత్రి పరసారత్నం, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మెడికల్ కౌన్సిల్ చైర్మన్ హరి రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ గురవారెడ్డి విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు పంచాయతీ లో డోర్ టూ డోర్ కార్యక్రమం

తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్ 5: తాళ్లరేవు మండలం తాళ్లరేవు పంచాయతీ లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కే. దుర్గా ప్రసాద్ అధ్వర్యంలో పంచాయతీ లోని 8 పోలింగ్ బూత్ పరిధిలో గల ఇల్లు డోర్ టూ డోర్ కార్యక్రమం గత 40 రోజులు గా చేస్తున్నారు, ఈరోజు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధూళిపూడి వెంకటరమణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు తో డోర్ టూ డోర్ వివరించి కరపత్రాలు అందచేశారు, కూటమి ప్రభుత్వం పని తీరు పై ప్రజలు సానుకూలంగా ఉన్నారు అని, ఎప్పుడు స్థానిక ఎన్నికలు వచ్చినా ప్రజలు ఆశీర్వదించడానికి ఉత్సాహంగా ఉన్నారు, ఈ కార్యక్రమం లో వాసంశెట్టి శ్రీనివాసరావు, వడ్డి విజయ్, కుడిపూడి మల్లేశ్వశరావు, పినపోతు నాగేశ్వరావు, సత్తిరాజు, లోవరాజు, అప్పలరాజు, రెడ్డి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ మందిర నిర్మాణానికి రూ.4.24 లక్షల శ్రీవాణి ట్రస్ట్ న